నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

ఆదివారం 28 జనవరి 2024

# నిమ్జ్ భూ బాధితులపై... అధికారుల దౌర్జన్యం

**–అక్రమ కట్టడాలాంటూ రాత్రివేళ కూల్చివేత**





ఝరాసంగం,మేజర్ న్యూస్: నిమ్జ్ భూ బాధితులపై అధికారులు దౌర్జన్యం ప్రదర్శించి తమ భూముల్లో అక్రమ కట్టడాలు చేపట్టారని ఇళ్లను,రేకుల షెడ్లను కూల్చివేశారు. స్థానిక సర్పంచ్ కానీ సంబంధిత బాధితుల గాని ఎలాంటి నోటీసులు జారీ చేయకుండానే అధికారులు కట్టడాలను కూల్చివేసి బాధితులను భయభ్రాంతులకు గురి చేశారు. ఈ సంఘటన ఝరాసంగం మండలంలో గ్రామంలో ఎల్గోయి శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.ఝరాసంగం మండలంలోని ఎల్గోయి, బర్దిపూర్, చిలేపల్లి, గ్రామంలో జాతీయ పెట్టుబడుల ఉత్పాదకమండలి (నిమ్జ్) ప్రాజెక్టు కోసం అధికారులు భూసేకరణ చేపట్టారు. అయితే కేవలం ఎల్గోయి గ్రామంలోనే దాదాపు మూడు వేల ఎకరాల భూమిని ప్రాజెక్టు కింద ఆ గ్రామస్తులు కోల్పోవడం జరిగింది. ఈ ప్రాజెక్టు కింద కోల్పోయిన తమకు ఒక ఉద్యోగం, ప్లాట్లు కేటాయించాలని గతంలో అధికారులను కోరారు. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదు. గ్రామంలో నెలకొల్పిన 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావు కు సైతం భూములు కోల్పోయిన తమకు ఇంటి నిర్మాణాలు, సామూహిక భవనాలు, గ్రామంలో లైబ్రరీ లాంటి అవసరాలకు భూమిని కేటాయించాలని విన్నవించారు. అందుకు ఆయన ప్రతిస్పందిస్తూ జిల్లా కలెక్టర్కు సభాముఖంగా ఆదేశించారు. అధికారులు ఆదేశించిన వారం రోజుల్లోనే రెవెన్యూ, టీఎస్ఐఐసీ బృాఎందం సర్వే నిర్వహించి, చేతులు దులుపుకున్నారు. ఈ విషయం అంతటితోనే సద్దుమణిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరడంతో గ్రామంలోని భూ బాధితులు ప్రజాప్రతినిధుల సహకారంతో స్థలాలలో రేకుల షెడ్లు,

వివరాలు 2లో

# పెండింగ్ పనుల నిధులు మంజూరు చేయండి

**కర్దనూరులో ఒక కోటి 14 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రారంభత్సవాలు**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; గత ప్రభుత్వం హయాంలో నియోజకవర్గంలోని గ్రామాల అభివృాఎద్ధి కోసం మంజూరైన పనులకు సంబంధించిన 475 కోట్ల రూపాయల నిధులను సత్వరమే మంజూరు చేయాలని, గ్రామాల అభివృాఎద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.పటాన్ చెరు మండలం కర్దానూర్ గ్రామంలో శుక్రవారం ఒక కోటి 14 లక్షల 60 వేల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృాఎద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం నూతన అభివృాఎద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

వివరాలు 2లో

# ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే విజయం తథ్యం




**అంగవైకల్యం అన్నది శరీరానికి గానీ మనస్సుకు కాదు.**
**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



సంగారెడ్డి మేజన్ న్యూస్ ప్రతినిధి ; దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే వారు అనుకున్న లక్ష్యాలను సాధించి విజయాలను సొంతం చేసుకోగలుగుతారని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు 2023-24, మరియు లూయిస్ బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ, అంగవైకల్యం అన్నది శరీరానికి గాని మనసుకు కాదని, దృాఎఢ సంకల్పంతో ఆశయాన్ని నిర్ణయించుకుని ఆ దిశగా అడుగులు వేస్తే కచ్చితంగా అనుకున్నది సాధిస్తారన్నారు. ఈ సందర్భంగా తన ఐఏఎస్ బ్యాచ్ అధికారి అజయ్ ఆరోరా విజయాన్ని సభికులకు చెప్పారు. ఆయన పూర్తి అంధుడైనప్పటికీ పట్టుదల ఆత్మవిశ్వాసంతో విజయాన్ని సాధించారని, రాజస్థాన్ క్యాడర్లో ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ఆయన లాంటివారు అందరికీ స్ఫూర్తి ప్రదాతలన్నారు.దివ్యాంగులు సమాజంలోని సకలాంగులకు ఎంతమాత్రం తీసిపోకుండా తమ ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ, మరింత ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, జీవితంలో మంచిగా స్థిరపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జె.హనుమంతరావు మాట్లాడుతూ దివ్యాంగులు తమలో ఉన్న వైకల్యాన్ని గురించి ఆలోచించకుండా తమలో ఉన్న నైపుణ్యాలను, ప్రావీణ్యతను వెలికి తీసుకురావాలన్నారు. రాజ్యాంగపరంగా దివ్యాంగులు పొందాల్సిన హక్కులకు అంతరాయం కలిగితే, తమ సమస్యలు నెరవేరకపోయి నట్లయితే న్యాయ సేవా సదన్ లో ఒక చిన్న దరఖాస్తు ఇస్తే చాలన్నారు. సమస్య పరిష్కారానికి కృాఎషి చేస్తామని తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన సహాయం అందిస్తామన్నారు.ఈ సందర్భంగా ఆయన వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు.తమను న్యాయ సలహా కోసం సంప్రదించవచ్చనీ తెలిపారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని ఉద్బోదించారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సామాజిక సేవలందించిన దివ్యాంగులను కలెక్టర్, డి.ఎస్.ఎల్.ఎ సెక్రటరీ మేమొంటో, ప్రశంసా పత్రాలను బహూకరించారు. దివ్యాంగులకు సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సత్కరించారు.

వివరాలు 2లో

# లక్డారం గ్రామ క్రషర్ల పై... అధికారుల ఆకస్మిక తనిఖీ..!

**విచారణ కమిటీని వేసిన గంటల్లోనే తనిఖీలు..!**
**భారీ క్వారీలను చూసి నివ్వేరపోయిన అధికారుల బృందం..**
**నిబంధనలు అతిక్రమించిన వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవు..!**



సంగారెడ్డి మేజ న్యూస్ ప్రతినిధి ; ఎన్నో సంవత్సరాలుగా లక్డారం గ్రామస్తుల పాలిట శాపంగా మారిన క్రషర్ నిర్వాహకులపై ప్రభుత్వం కన్నెర్ర చేసింది.గత రెండు రోజులుగా ఉన్నతాధికారుల ఆదేశాలతో విచారణ కమిటీని వేయాలని నిర్ణయించిన జిల్లా కలెక్టర్ కమిటీలోని ఉన్నతాధికారులతో శనివారం సంగారెడ్డిలో సమావేశం నిర్వహించిన అనంతరం ఆర్డీవో రవీందర్ రెడ్డి సారథ్యంలోని పోలీస్,మైనింగ్,కాలుష్య నియంత్రణ మండలి,

వివరాలు 2లో

# నిమ్జ్ భూ బాధితులపై అధికారుల దౌర్జన్యం

## –అక్రమ కట్టడాలాంటూ రాత్రివేళ కూల్చివేత

మొదటిపేజీ తరువాయి...

ఇండ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. దీనిని అధికారులు జీర్ణించుకోలేక ముక్కుమ్మడిగా దాడి చేసి కట్టడాలను కూల్చివేసి బాధితులపై తమ ప్రతాపం కనబరిచారు.కనీసం ఈ ప్రభుత్వంలోనైనా తమకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తారని వారు ఆశించారు. కానీ ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి, టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ అనురాధ, స్థానిక తహసీల్దార్ సంజీవరావు, డిప్యూటీ తాహసీల్దార్ యాసిన్, ఆర్ ఐ రామారావు ప్రభుత్వ స్థలాలలో నిర్మిస్తున్న రేకుల షెడ్లు, ఇండ్లు, ఆయా మతాలకు సంబంధించిన జండాలను సైతం నాలుగు జెసీపీల సహాయంతో కూల్చివేశారు. జహీరాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నోముల వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామం నలువైపులా పోలీసు బలగాలను పహారకాస్తూ ఎక్కడివారికక్కడ చెల్లాచెదరంచేశారు. దాదావు 400 మంది పోలీసులు గ్రామం చుట్టుముట్టడంతో గ్రామస్తులంతా భయాందోళనకు లోనయ్యారు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి ఇండ్లు లేని వారికి ఇళ్ల స్థలాలు కేటాయింపు తో పాటు, సామూహిక భవనాలు, లైబ్రరీ వాటికి భూమిని కేటాయించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

### ప్రభుత్వ అధికారులు తీరు సరికాదు

– ఎమ్మెల్యేమాణిక్ రావు

ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాణిక్ రావు ఎల్గోయి గ్రామానికి వెళ్లి కూల్చివేసిన ఇండ్లు, రేకుల షెడ్ల ను పరిశీలించి స్థానిక నాయకులతో కలిసి బాధితులను పరామర్శించారు. అధికారుల అత్యుత్సాహం పనికిరాదని అన్నారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు బాధితులు నిర్మించుకున్న స్థలంలో పక్కా ఇల్లు మంజూరు చేయడానికి అంగీకరించారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ విధంగా చేయడం సరికాదన్నారు. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిడిసి మాజీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ మాట్లాడుతూ అధికారులు సరిహద్దులు ఏర్పాటు చేయకుండానే భూ బాధితుల కట్టడాలను కూల్చివేయడం సరికాదన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి బాధితులు ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్నారని అధికారులు వీటిని గమనించకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం, గ్రామ సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్ నాయకులు బండి మోహన్, శివప్ప, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనుల నిధులు మంజూరు చేయండి

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న ప్రస్తుత తరుణంలో పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదల చేయాలని, అభివృాఎద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. గత దశాబ్ది కాలంలో ప్రతి గ్రామాన్ని అభివృాఎద్ధికి ప్రతీకగా నిలపడంతోపాటు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు జివిఆర్ ఎంటర్ప్రై సౌజన్యంతో వివిధ కార్యక్రమాల చేపట్టామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్మ్మ శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎర్ర భాగ్యలక్ష్మి సత్యనారాయణ, ఎంపీటీసీ నాగజ్యోతి లక్ష్మణ్, పంచాయతీరాజ్ డి ఈ సురేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకటరెడ్డి, గ్రామపంచాయతీ పాలక వర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పది ఇంటర్‌లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

## కలెక్టరు రాజర్షి షా.



మెదక్ మేజన్ న్యూస్ ప్రతినిధి ; పది, ఇంటర్ లో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా అధ్యాపకులు, ఉపాద్యాయులు కృాఎషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యాపకులకు సూచించారు.మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణం లో ఉన్న ఎల్లెంకి జూనియర్ కళాశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా విద్యాధికారి సత్యనారాయణ ,జిల్లా విద్యాధికారి రాధా కిషన్ తో కలెక్టర్ రాజర్షి షా , సందర్శించారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ పది,ఇంటర్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు, 100% ఉత్తీర్ణత సాధించేందుకు ఇంటి వద్ద తీసుకోవాల్సిన చర్యలు మరియు విద్యార్థుల ప్రిపరేషన్ గురించి సూచనలు చేయడం జరిగింది.ఈ రెండు నెలల కాలం మంచిగా కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలియజేశారు. విద్యార్థులను టీవీ మాధ్య మాలకు ఫోన్లకు దూరంగా ఉంచాలని వారు సరిగ్గా చదువుకున్నారా లేదా అని పరిశీలించాలని నిరంతరం అధ్యాపకులకు అందుబాటులో ఉండాలని విద్యార్థులకు సూచించడం జరిగింది.విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలని అధ్యాపకులు ఇచ్చే సూచనలను మంచి ఫలితాలు సాధించాలని, విద్యార్థుల ప్రిపరేషన్–ప్రణాళిక గురించి వారితో ముచ్చటించాడు జరిగింది.విద్యార్థులు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను గ్రాండ్ టెస్ట్ లను సద్వినియోగ పరుచుకోవాల ని, విద్యార్థులను పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలని ,చదువు తప్ప వేరే ఇతర పనులు విద్యార్థులకు చెప్పకుండా ఉండాలని తెలియజేశారు.కళాశాల లో అధ్యాపకులతో సిలబస్,విద్యార్థుల హాజరు, ఏబిసిడి గ్రూపు గా విభజించిన విద్యార్థుల యొక్క స్థాయి నీ



తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా కష్ట పడి చదివి , అధ్యాపకులకు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ , ఎంఈఓ బుచ్చయ్య నాయక్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్డారం గ్రామ క్రషర్ల పై... అధికారుల ఆకస్మిక తనిఖీ..!

**విచారణ కమిటీని వేసిన గంటల్లోనే తనిఖీలు..!**
**భారీ క్వారీలను చూసి నివ్వేరపోయిన అధికారుల బృందం..**
**నిబంధనలు అతిక్రమించిన వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవు..!**

మొదటిపేజీ తరువాయి...

నీటిపారుదల శాఖ, అధికారుల బృాఎందం గ్రామంలోని క్రషర్లు,క్వారీల పై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలు పది రోజులు నిర్వహించనున్నట్లు తెలిసింది.అందులో భాగంగా శనివారం సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ సప్లై,కె.ఎస్.ఆర్ మైన్స్ లను అకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ సప్లయర్స్ కు చెందిన క్వారీనీ పరిశీలించిన ఆర్డిఓ రవీందర్ రెడ్డి, డి.ఎస్.పి పురుషోత్తం రెడ్డిలు మాట్లాడుతూ సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ సప్లయర్స్ కు క్వారీ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలిందని అన్నారు.క్రషర్ల యాజమాన్యాలు నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు.కొన్ని క్రషర్ల యాజమాన్యాలు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నట్లు ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.కమిటీ ఆధ్వర్యంలో 10 రోజులు పూర్తి విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించినట్లు తెలిపారు.ఇప్పటివరకు క్రషర్ల యాజమాన్యాలపై 11 కేసులు నమోదైనట్లు అన్నారు.కొందరు అధికారుల పై ఫిర్యాదులు అందినట్లు తేలిందని విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన క్రషర్ యాజమాన్యాలు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.ఈ సందర్భంగా కె.ఎస్.ఆర్ మైన్స్ ప్రాంతాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. చెరువు దగ్గర ఉన్నట్లు తేలితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా వారితో నీటిపారుదల ఈఈ మధుసూదన్ రెడ్డి, మైనింగ్ ఏడి మధుకర్, కాలుష్య నియంత్రణ శాఖ అధికారి ఈ,ఈ గీత, పటాన్ చెరు తాసిల్దార్ భాస్కర్. పటాన్ చెరు నీటిపారుదల ఏ.ఈ దిలీప్ తో పాటు అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాసులు



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : పాఠశాలలో తొందర్లోనే డిజిటల్ క్లాసులు ప్రారంభం కానున్నాయని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విట్టల్ అన్నారు శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరిపడు టీవీలను అమర్చగా వాటిని ప్రారంభించారు ఈ ప్యానెల్ బోర్డులు టీవీతో పాటు బోర్డు కూడా ఉంటుందని శుద్ధ ముక్కలు లేకుండా ఈ బోర్డులపై రాయవచ్చని దీనివల్ల డస్ట్ ఎలర్జీ కూడా విద్యార్థులకు గాని ఉపాధ్యాయులకు గాని ఉండదని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ కార్యదర్శి రామచంద్ర చారి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే విజయం తథ్యం

మొదటిపేజీ తరువాయి...

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.బ్యాటరీ వీల్ చైర్స్(2), ఫోర్ జి స్మార్ట్ ఫోన్స్(3), రిట ఫిట్టేడ్ మోటారైజ్డ్ వెహికల్స్(8) అర్హులైన దివ్యాంగులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డి డబ్ల్యు ఓ సంధ్యారాణి,డీఆర్డీఓ శ్రీనివాసరావు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గాయత్రీ దేవి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఈవో వెంకటేశ్వర్లు, మెప్మా పీడీ గీత, ఏపీడి సూర్యరావు, సిడిపిఓ రేణుక, యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు కూనవేణుగోపాల్, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు జుబేదా, మన్నె పోచయ్య, బొక్క ఇస్మాయిల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.



# మదర్ ఆఫ్ డెమోక్రసీ థీమ్‌తో రెసోనెన్స్ విద్యార్థినుల అతిపెద్ద మానవహారం

## - 75 మీటర్ల జెండాతో కవాతు - ఘనంగా గణతంత్ర దినోత్సవం



హైదరాబాద్, జనవరి 2024: రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను దుండిగల్ క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా'మదర్ ఆఫ్ డెమోక్రసీ' థీమ్ తో విద్యార్థినులు భారతదేశ మ్యాప్ ఆకారంలో మానవహారంగా ఏర్పడ్డారు. ఇది అతిపెద్ద మానవహారం. 75 మీటర్ల పొడవు గల భారతదేశ జెండాతో కవాతు నిర్వహించారు. ఈ కవాతులో విద్యార్థులతో పాటు ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయం వ్యవస్థాపకులు, మోటివేషనల్ స్పీకర్ శ్రీమతి భారతీయం సత్యవాణి, రెసోనెన్స్ హైదరాబాద్ సెంటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి భారతీయం సత్యవాణి మాట్లాడుతూ 75 మీటర్ల భారత జెండాతో కవాతు చేస్తూ వినూత్న రీతిలో గణతంత్ర దినోత్సవాన్ని జరిపిన అందరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ హైదరాబాద్ సెంటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం 2024 థీములు.. 'వికాస్ భారత్' (అభివృాఎద్ధి చెందిన భారతదేశం), 'భారత్ లోక్ తంత్ర కి మాతృాఎక' (భారతదేశం - ప్రజాస్వామ్యానికి తల్లి) ఈ గణతంత్ర దినోత్సవ పెరేడ్ లో మహిళా కేంద్రీకృాఎత - త్రి - సేవలను చేర్చడం ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని సూచిస్తుందని తెలిపారు. రెసోనెన్స్ విద్యా సంస్థలలోని విద్యార్థినులతో ఈ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగానూ,గర్వంగానూ ఉందన్నారు. మహిళలు కేంద్రంగా 75వ గణతంత్ర దినోత్సవంలో భాగమైనందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఇటువంటి వేడుకలు మన గతాన్ని గౌరవించడమే కాకుండా భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, 600 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.






**రెసోనెన్స్ గురించి..** రాజస్థాన్‌లోని కోటలో 2001 సంవత్సరంలో ఆర్ కే వర్మ 'రెసోనెన్స్' ను స్థాపించారు. ఇది ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్. ఆయన ఐఐటీ మద్రాస్లో విద్యనభ్యసించారు. ఇది రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైంది. రెసోనెన్స్ 150 పైగా కేంద్రాలతో 87 నగరాల్లో దేశవ్యాప్తంగా విస్తరించింది. పది లక్షల మందికి పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చింది. ఇప్పటి వరకు 3,00,000 పైగా ఐఐటీ, ఎన్ఐటీ, మెడికల్ ర్యాంకర్లను తయారు చేసింది. భారతదేశం అంతటా ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ ఔత్సాహికుల లక్షలాది మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చింది. 20 ఏళ్లుగా విజయ పథంలో నడుస్తుంది. 2018 సంవత్సరంలో రెసోనెన్స్ హైదరాబాద్ సెంటర్స్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు హైదరాబాద్ కు తీసుకువచ్చారు. నిబద్ధత కలిగిన బృాఎందంతో రెసోనెన్స్ హైదరాబాద్ కేంద్రాలు 80 శాతం సక్సెస్ రేట్‌తో నడుస్తున్నాయి...

# బడంగ్‌పేట్ అభివృద్ధికి అందరి కృషి కావాలి

## - కార్పొరేషన్ సిబ్బంది తో పాటు ప్రజాప్రతినిధులు సహకరించాలి

బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 27); బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయంలో బీ ఎం సీ సభ్యుల పదవీకాలం నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయని మేయర్ డిప్యూటీ మేయర్ లు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయంలో శనివారం పదవి కాలం 4సం..లు పూర్తయిన ఐదో సంవత్సరానికి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షత మేయర్ పారిజాత రెడ్డి వహించారు. ప్రజా ప్రతినిధులు కలిసి కేక్ కట్ చేసి, ఘనంగా కార్పొరేషన్ సిబ్బంది శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... ఈ పదవీకాలంలో తనకు సహకరించిన ప్రజలకు కార్పొరేటర్లకు కో ఆప్షన్ సభ్యులకూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మీ అందరి సహకారంతో బడంగ్పేట్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. అందరి సహకారంతో అభివృద్ధిని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆమె పేర్కొన్నారు. ప్రతి కార్పొరేటర్ సమావేశానికి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ మాట్లాడుతూ... సమానత్వంతో ప్రతి పనిలో కలిసికట్టుగా కార్పొరేషన్ అభివృద్ధి చేసుకుందామన్నారు. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామన్నారు. మీ సహకారం భవిష్యత్తులోకూడ ఇలాగే ఉండాలని, ఈ ఒక్క సంవత్సరం కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిద్దామని పలు అభివృద్ధి పనులు కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావు, మేనేజర్ నాగేష్ బాబు, ఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి, కార్పొరేషన్ వివిధ విభాగాల సిబ్బంది, 30 మంది కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్ పాషా, నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన వరి నారుమడిని పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్త



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 27): నందిగామ మండల కేంద్రానికి చెందిన బొడ్డగొల్ల నర్సింహులు యాదవ్ అనే రైతు తన 3ఎకరాల్లో భూమిలో సాగుచేసేందుకు పెంచిన వరినారుమడి పూర్తిగా ఎండిపోయింది. దీంతో సదరు రైతు నందిగామ మండల వ్యవసాయశాఖ అధికారిని సంప్రదించడంతో స్పందించిన ఆయన వ్యవసాయశాస్త్రవేత్తలకు సమాచారం ఇచ్చారు. ఈమేరకు శనివారం మహబూబ్‌నగర్ జిల్లా డిఏటిటిసి కోఆర్డీనేటర్ డాక్టర్ భరత్‌భూషణ్‌రావు నందిగామను సందర్శించి ఎండిపోయిన రైతు వరి నారుమడిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెర్బిసైడ్‌ను మోతాదుకు మించి లేదా ఏదైనా కాంటాక్ట్ హెర్బిసైడ్‌ను పిచికారీ చేయడం వలన నారుమడి ఎండిపోయివుండ వచ్చని వివరించారు. కలుపు నివారణ మందులు పిచికారీ చేసే ముందు రైతులంతా వ్యవసాయశాఖ అధికారిని గాని వ్యవసాయశాఖ విస్తరణాధికారులను గాని సంప్రదించి సలహాలు, సూచనలు పొందాలని కోరారు. ఎండిన నారుమడి శాంపిల్‌ను పరిశోధన నిమిత్తం తీసుకెళ్ళడం జరుగుతున్నట్లు ఆయన వివరించారు.

## నేడు యాచారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రాక

- మల్కిజ్ గూడా. గడ్డ మల్లయ్య గూడలో పలు అభివృద్ధి పనులపై శంకుస్థాపనలు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వరికుప్పల సుధాకర్



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 27): ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగాడ్డి మండల పరిధిలో మల్కిజ్ గూడ. గడ్డ మల్లయ్య గూడకు పలు అభివృాఎద్ధి పనులపై పనులు ప్రారంభించడానికి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వరికుప్పల సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం అనంతరం ఆయన మాట్లాడుతూ యాచారం మండల పార్టీ కార్యకర్తలు. నాయకులు. సర్పంచులు ఎంపీటీసీలు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ మైనార్టీ నాయకుల సమీక్ష సమావేశం పాల్గొన్న ఖలీల్




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 27) హైదరాబాదులోని తెలంగాణ భవన్లో మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో శనివారం. ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ మైనార్టీ నాయకుల సమీక్ష సమావేశంలో పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు తరలి వెళ్ళినట్టు ఆయన చెప్పారు. సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించినట్లు తెలిపారు. సమావేశంలో అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 27) మండలంలోని శంకర్ కొండ తాండ లో బి టి రోడ్డు నిర్మించాలని కోరుతూ శనివారం. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నీ హైదరాబాదులోని ఆయన నివాసంలో గ్రామ వార్డు సభ్యులు రాజు నాయక్ తాండ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కత్వ వాగు వంతెన నుండి దయ్యాల బోడు తండా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో విజయ్ రాథోడ్, రాజేష్, జైపాల్, రాజు, వినోద్ తదితరులు ఉన్నారు.

# గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**: మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.**



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 4వ తేదీ నుండి 11వ తేదీ వరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం అభియాన్) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పెద్దశంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు... శనివారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. పేదల సంక్షేమం మహిళా సాధికారత అంతర్గత బాహ్య భద్రత సాంస్కృతిక పునరుద్ధరణ తదితర అంశాల్లో భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా గత పది సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం ఎన్నో రంగాల్లో అసాధారణ అభివృద్ధి సాధించిందని వివరించారు.. పల్లెకు పోదాం అభియాన్ కార్యక్రమం ద్వారా ఇంటింటికి కార్యకర్తలు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి గ్రామ బూత్ స్థాయిలో ప్రజలందరికీ వివరించాలన్నారు... జహీరాబాద్ పార్లమెంట్ సహ విస్తారక్ గా రాచర్ల అశోక్ అందరికీ అందుబాటులో ఉంటారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్ మంగలి కృష్ణ.. మహేష్. బుగుడాల కృష్ణ అనిల్ సుభాష్ సురేష్ అంజయ్య రాజు భూమేష్.. తదితరులు పాల్గొన్నారు.

# సాయి నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం కార్పొరేటర్ పుష్పనగేష్ కాలనీ లో బస్తి దర్శన్ కార్యక్రమం నిర్వహించి, కాలనీలో నిర్మించిన టిమ్ పార్క్ లో వాచ్మెన్ లేక పార్క్ మైంటెనెన్సు సరిగా ఉండడం లేదు అని తెలిపిన సందర్భంగా జిహెచ్ఎంసి అధికారులతో చర్చించి శ్రీను అనే జిహెచ్ఎంసి వర్కర్ ను వాచ్మెన్ గా పెట్టడం జరిగింది.సమస్యను ఎంత త్వరగా చేసినందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసి కార్పొరేటర్ ఘనంగా సన్మానించడం జరిగింది.అలాగే కాలనీ లో ఉన్న ప్యాచ్ వర్క్ లను కూడా ఇదే విధంగా పూర్తి చెయ్యాలి అని కాలనీ వాసులు కొరకు వారం రోజులలో పూర్తి చేయిస్తా అని హామీ ఇచ్చిన కార్పొరేటర్.వారితో కాలనీ అధ్యక్షులు శంకర్ యాదవ్,రాజ్ కుమార్, ప్రకాష్, గోవర్ధన్ రెడ్డి,వీరిశెట్టి, సంగప్ప,శంకర్, అనసూయ, నాగరాజు, రామారావు,చంద్రమౌళి,రవి తదితరులు.

# రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**: పేట ఎస్సై బాలరాజ్**



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పెద్ద శంకరంపేట ఎస్సై బాలరాజ్.. ఎన్ హెచ్ ఏ ఐ ఎం ఎస్ మేనేజర్ మహమ్మద్ ఖాజా మైనుద్దీన్ లు అన్నారు.. శనివారం 161 జాతీయ రహదారిపై కోలపల్లి టోల్ ప్లాజా వద్ద రోడ్డు భద్రత వారోత్సవాలపై వాహన చోదకులకు ప్రజలకు అవగాహన కల్పించారు... ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని.. వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు ఉంచుకోవాలన్నారు.. కార్లు పెద్ద పెద్ద వాహనాలలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి అన్నారు.. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారని రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని మొబైల్ ఫోన్ మాట్లాడుతూ కూడా వాహనాలు నడపవద్దని.. సర్వీస్ రోడ్లపైనే ప్రయాణం చేయాలని వివరించారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హైవే పెట్రోలింగ్ సిబ్బంది.. అంబులెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# బస్తీ దర్శనం కార్యక్రమం అధికారులతో కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : బస్తి దర్శన్ లో భాగంగా శేరిలింగంపల్లి నియోజికవర్గం ఓల్డ్ ఎం.ఐ.జి కాలనీ లో జలమండలి మరియు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి .ఎం.ఐ.జి కాలనీ లో ఇటీవల డ్రైనేజ్ లైన్ వేయడం తో వాటిని పరిశీలించి రోడ్ వేయాలని అని కోరారు.కొన్ని చోట్ల డ్రైనేజ్ సమస్య ఉన్న చోట్ల జలమండలి అధికారుల కు డ్రైనేజ్ లైన్ లో అన్ని మన్ హోల్స్ ను శుభ్రం చేసి అవసరమున్న చోట కొత్త డ్రైనేజ్ పైప్ లైన్ లకు ప్రతిపాదనలు పెట్టాలని ఆదేశించారు.కాలనీ లో సి.సి రోడ్లు ప్రారంభించని చోట రిటెండర్ కి కాల్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కాలనీ లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు.బస్తి దర్శన్ లో తమ దృష్టి కి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమనికి జలమండలి ఏ.ఈ సుబ్రమణ్యం, ఇంజనీరింగ్ డి.ఈ రమేష్ ,కాలనీ అధ్యక్షుడు వెంకట్ రావు, సెక్రెటరీ సుబ్బా రావు డైరెక్టర్లు నారాయణ,నీలకంఠ మరియు డివిజన్ అధ్యక్షుడు భాస్కర్ ముదిరాజ్,వార్డ్ మెంబర్ తిలావత్,సీనియర్ బి.ఆర్.ఎస్ నాయకులు సంపత్,చిన్న,మహిళ అధ్యక్షురాలు జ్యోతి,ఎక్స్ కౌన్సిలర్ నాగమణి,స్వర్ణ లత,రాకేష్,కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపుగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రసంశా పత్రం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం కు పారిశుద్ధ్య విభాగంలో ఉత్తమ సేవలకు గుర్తింపుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బొల్లారం మున్సిపల్ విధులు నిర్వహిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ కు ఉత్తమ సేవలకు గాను కలెక్టర్ వల్లూరి క్రాంతి చేతుల మీదుగా ప్రసంశా పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ కలెక్టర్ చేతుల మీదుగా ప్రసంశా పత్రాన్ని అందుకోవడం తన కు మరింత బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, సంగారెడ్డి జిల్లా ఎస్పీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## జిన్నారం గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులుగా యనగండ్ల నరేందర్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిన్నారం గౌడ సంఘ సభ్యులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో గీత కార్మిక సంఘం సభ్యులు జిన్నారంలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో గౌడ సంఘం సభ్యుల సమక్షంలో యనగండ్ల నరేందర్ గౌడ్ అధ్యక్షులుగా,మెట్టు సురేందర్ గౌడ్ ఉపాధ్యక్షులుగా డైరెక్టర్లుగా కోకట్ శ్రీనివాస్ గౌడ్, గోపగోని రాజు గౌడ్ గోకర్ చంద్రకళ గార్లను గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవంతో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్న యనగండ్ల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం సభ్యులు పెద్దలు నా మీద నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిన్నారం గౌడ సంఘాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను గౌడ సంఘాల కు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిన్నారం గౌడ సభ్యులు పాల్గొన్నారు.

# మానాక్సియా పరిశ్రమ యజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలి

- కార్మికులకు న్యాయం చేయాలి.
- కార్మికుల అండగా సిఐటియు.



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం పారిశ్రామిక ప్రాంతంలోనే మానాక్సియ పరిశ్రమ యజమాన్యాన్ని తక్షణమే అరెస్టు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే. రాజయ్య డిమాండ్ చేశారు.శనివారం ఆయన మాట్లాడుతూ పరిశ్రమయజమాన్యం కార్మిక చట్టాలను తుంగలో తొక్కిందని అన్నారు. కార్మిక చట్టాలను ఏమాత్రం గౌరవించడం లేదని అన్నారు. కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరించినందున కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఐదు సంవత్సరాల క్రితం పరిశ్రమ యజమాన్యం ప్రభుత్వం దగ్గర లాకౌట్ చేయడానికి ఎటువంటి అనుమతులు తీసుకోలేదని అన్నారు. చట్టానికి విరుద్ధంగా లాకౌట్ ప్రకటించినదని అన్నారు.కార్మికులకు ఎటువంటి న్యాయం చేయకుండా యంత్రాలను తరలించాలని ప్రయత్నం చేయడం దారుణమని అన్నారు. ఓ పక్క కోర్టులో కేసు నడుస్తుందని అన్నారు కార్మికులకు సెటిల్మెంట్ కాలేదని అన్నారు కార్మికులకు సెటిల్మెంట్ చేయకుండా, న్యాయం చేయకుండా నష్టపరిహారం చెల్లించకుండా యంత్రాలను తరలించడం దుర్మార్గమని అన్నారు. పోరాడుతున్న కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని అన్నారు, కార్మికుల పక్షాన పోరాట ను ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. యజమాన్యము కార్మికులకు మొదట న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చంద్రశేఖర్, సురేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పరిశ్రమ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30న జాబ్ మేళా

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వందన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పేటియం కంపెనీలో ( 50 )ఉద్యోగాల భర్తీకి జనవరి 30న ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల పాత వెలుగు ఆఫీస్ లోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అభ్యర్థుల వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు ఉండాలని, ఎస్ఎస్ సి, ఇంటర్, డిగ్రీ విద్యార్హతలు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. జీతం రూ. 18,000/- నుండి 25,000/- వరకు ఉంటుందని తెలిపారు.ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈనెల 30న నిర్ణీత సమయంలోగా తమ విద్యార్హతల ధ్రువపత్రాలు, ఎస్ఎస్సీ మెమో, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో నేరుగా జాబ్ మేళాకు హాజరు కావాలని ఆమె సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 08455-271010 లో సంప్రదించవచ్చని తెలిపారు.

# వ్యక్తి అదృశ్యం



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ కు చెందిన మెడిగే అంజయ్య(60) ఈ నెల 24వ తేదీన సంగారెడ్డి లో పని ఉందని ఇంట్లో చెప్పి వెళ్లాడని,చీకటి పడిన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల,తెలిసినవారి వద్ద, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించకపోవడంతో తన తమ్ముడు మెడిగే శివకుమార్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది,పోలీసులు మిస్సింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని, ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు మెడిగే అంజయ్య ఇంటినుండి వెళ్ళినప్పుడు తెల్లని షర్ట్, నల్లని ప్యాంట్ దరించడాని, నల్లని జుట్టు ఉందని,ఎత్తు 5'5 ఉన్నాడని ఆనవాళ్లు తెలియజేస్తూ ఎవరికైనా కనబడితే రాయికోడ్ ఎస్సై -8712656770 జహీరాబాద్ సీఐ 8712656732వి రాయికోడ్ పోలీస్ స్టేషన్ -8019758698 ఈ నెంబర్ లకు సంప్రదించాలని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా వివేకానంద ఉన్నత పాఠశాల పదవ వార్షికోత్సవ వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలో జంమ్గి (కె) చౌరస్తా వద్ద గల వివేకానంద ఉన్నత పాఠశాల పదవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఆనందోత్సహాలతో పలు రకాల పాటలు పాడారు, నృఎత్యాలు చేశారు,పలు నాటికలను ప్రదర్శించారు, ఈ కార్యక్రమాలు అందరిని అలరించాయి, ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పట్లోళ్ల విఠల్ మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో, ఉపాధ్యాయుల మంచి విద్యాబోధనతో,పలు రకాల కార్యక్రమాలతో 10సంవత్సరాలుగా విజయవంతంగా పాఠశాలను ముందుకు నడిపించడం జరుగుతుందని తెలిపారు,మా విద్యాబోధనపై నమ్మకంతో విద్యార్థులను పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు,పెద్దలకు,నా తోటి సభ్యులకు ఉపాధ్యాయులకు,సిబ్బందికి కృఎతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు,సిబ్బందికి, సభ్యులకు మెమోంటోలు అందించి శాలువలతో సన్మానించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో కరస్పాండెంట్ పట్లోళ్ల విఠల్,ప్రధానోపాధ్యాయురాలు సి.లీన,పాఠశాల సభ్యులు,ఉపాధ్యాయులు,పలు గ్రామాల పెద్దలు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి పూరిగుడిసె దగ్ధం



కోహెడ మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని బాదుగుల చెరువు సమీపంలో వేల్పుల చంద్రయ్యకు చెందిన పూరిగుడిసె ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమయ్యింది. శనివారం రైతు వేల్పుల చంద్రయ్య, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. తన వ్యసాయబావి వద్ద నిర్మించుకున్న పూరి గుడిసెలో అతడు లేని సమయంలో ప్రమాదవశాత్తు గడ్డివాము అంటుకొని మంటలు వ్యాపించాయి. దీంతో అటుగా వెళ్తున్న గ్రామస్థులు గమనించి పూరి గుడిసె పరిసరాలలో ఉన్న సుమారు 30 మేకలను అక్కడి నుండి విడిపించారు. అనంతరం మంటలు చెలరేగడంతో గుడిసెలో ఉన్న సిలిండర్ పేలి గుడిసె పూర్తిగా కాలిపోయినట్లు బాధితుడు చంద్రయ్య తెలిపారు. గ్రామపంచాయితి వాటర్ట్యాంకర్తో మంటలను గ్రామస్థులు అదుపుచేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం సుమారు రెండున్నర లక్షల నష్టం జరిగినట్లు తెలిపాడు. సంఘటన స్థలానికి పోలీసులు, తహాశీల్దార్ సురేఖలు చేరుకొని పంచనామా నిర్వహించారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

# సమాజాభివృద్ధిలో పాత్రికేయులు కీలకం

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణలో అల్లాదుర్గం ఎస్సై.



అల్లాదుర్గం, మేజర్ న్యూస్: సమాజాభివృఎద్ధిలో పాత్రికేయుల పాత్ర కీలకమని అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్ లో సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సాంకేతిక యుగంలో సామాజిక మధ్యమాలు దూసుకుపోతున్నప్పటికీ.. ప్రజలు మాత్రం దినపత్రికల్లో వచ్చిన వార్తలనే చదవడంతో పాటు విశ్వసిస్తున్నారని చెప్పారు. వార్తలను ప్రచురించే ముందు ఒక్కటికి రెండు సార్లు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే వార్తగా మలచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్య విలేఖరి రఘుపతి, సాక్షి విలేఖరి వీరేందర్, అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు కే బ్రహ్మం, మాజీ ఎంపిటిసి గోపాల్, మోహన్ రాథోడ్, హెడ్ కానిస్టేబుల్ పాండు రాజ్, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన

## - తెలంగాణ రజక సంఘాల చైర్మన్ బస్వరాజ్ శంకర్



కోహెడ మేజర్ న్యూస్ :హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన యాటల శంకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి బస్వరాజు శంకర్ రెండు రైస్ బ్యాగులు పంపించగా తీగలకుంటపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తీగలకుంటపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోతి ఉదయభాస్కర్,గౌరవ అధ్యక్షులు ఇట్టిరెడ్డి రజనీకాంత్ రెడ్డి,ఉపాధ్యక్షుడు షరీఫ్,బిఎల్ఎ భూత్ ఇంచార్జ్ రేవోజి అరవింద్,యూత్ కాంగ్రెస్ నాయకుడు మెట్టు అజయ్ రెడ్డి,ఇట్టిరెడ్డి మహేందర్ రెడ్డి,మెతుకు శ్రీనివాస్ రెడ్డి,కక్కెర్ల బాలయ్య,ఇట్టిరెడ్డి భగవాన్ రెడ్డి,బస్వరాజ్ బాలయ్య,పెరుగు సంపత్ రెడ్డి,గుడిపల్లి కనకయ్య,మెతుకు రాజిరెడ్డి,పొన్నాల ప్రశాంత్,యాటల మహేందర్,పర్లపల్లి రజినీకాంత్,తదితరులు పాల్గొన్నారు

# ఆలయ విగ్రహా ప్రతిష్ఠాపన కరపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:లక్ష్మీపతి గూడెంలో వచ్చేనెల 22వ తేదీన నిర్వహించనున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ కరపత్రికను శనివారం పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా కమిటీ సభ్యులతో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, గ్రామ సర్పంచ్ లావణ్య జీవన్, వావిలాల ఉపసర్పంచ్ నవనీత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కుమ్మరి కృఎష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అరసం హైదరాబాద్ జిల్లా నూతన కమిటీ

## అధ్యక్షులు ఎస్ సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శి జి చంద్రమోహన్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రగతిశీలత, ప్రజాభాష, సామాజిక దృ్యాఎష్టి ప్రసరించిన ప్రజాసాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలంగాణ 'అరసం' ప్రధాన కార్యదర్శి రాపోలు సుదర్శన్ పేర్కొన్నారు. ఆకలి, దారిద్ర్యం, రాజకీయ బానిసత్వం, సాంఘిక వెనుకబాటు వంటి ప్రధాన సమస్యలపై సాహిత్యాన్ని సృాఎష్టించి ప్రజలను చెతన్యం చేయాలని కోరారు. హిమాయత్ నగర్, అమృాఎత ఎస్టేట్స్, ఐపీసో రాష్ట్ర కార్యాలయంలో శనివారం తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) హైదరాబాద్ జిల్లా విస్తృాఎత స్థాయి సమావేశం అధ్యక్షతన జరిగింది. రాపోలు సుదర్శన్ సమక్షంలో ఈ సమావేశం 'అరసం' హైదరాబాద్ జిల్లా కు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. 'అరసం' హైదరాబాద్ జిల్లా నూతన అధ్యక్షులుగా ఎస్. సూర్యప్రకాష్, ఉపాధ్యక్షులుగా జి. రామ్మోహన్ రెడ్డి, వి.వి. చారి, కుమార్ దోసల, సరోజ్ బాల ఠాకూర్, ప్రధాన కార్యదర్శిగా జి. చంద్రమోహన్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా డా. ఎస్. విజయభాస్కర్, బి. వెంకటేశ్వర్లు, జి. శివ కుమార్, డి.కె. నాయక్, కోశాధికారిగా అటుకుల రాజు, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ .వేముల నారాయణ, ఛత్రపతి శివాజీ, కె. కిషన్, ఎన్.ఆర్. శ్రీనివాస్, ఆర్. సృాఎజన కుమార్, బి. మాధవి, బి. నాగరాజు లు ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా రాపోలు సుదర్శన్ నూతన కమిటీని అభినందిస్తూ 'అరసం' కు దేశంలో ఘనమైన చరిత్ర ఉందని, పదునెక్కిన అభ్యుదయ సాహిత్య ఉద్యమకారులను త యారు చేసిందని, సకల ప్రజాపోరాటాలకు స్ఫూర్తి నిచ్చే సాహిత్యాన్ని దశాబ్దాలుగా 'అరసం' కవులు, రచయితలు సమాజానికి అందిస్తూఎ స్తున్నారని తెలిపారు. వట్టికోట ఆళ్వారుస్వామి, దాశరథి, పోత సురేందర్ రెడ్డి వయ్యి సామేలు వంటి తెలంగాణ ప్రముఖ సాహితీవేత్తలు 'అరసం' హైదరాబాద్ జిల్లా కమిటీలో సేవలందించారని అయన గుర్తు చేసారు. కవులు, కళాకారులు నేటికీ కొనసాగుతున్న ఫాసిస్ట్ ధోరణిని వ్యతరేకిస్తు, సాహిత్య కళారంగాలను పరిరక్షించాలని కోరుతూ విలువైన గతం, బలమైన వర్తమానం, ఆశావహమైన భవిష్యత్తు అన్న లక్ష్యంతో ముందుకు సాగాలని రాపోలు సుదర్శన్ పిలువునిచ్చారు. నూతనంగా ఎన్నికైన 'అరసం' హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. సూర్యప్రకాష్, జి. చంద్రమోహన్ గౌడ్ లు మాట్లాడుతూ రచనకు, కవిత్వానికి భాష గొప్ప మూలకమని, మాతృాఎభాష తెలుగు భాషను పరిరక్షించుకోవడానికి కవులు రచయితలు కృాఎషి చేస్తూ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా చూడాలన్నారు. భాష వునర్నిర్మాణం కృాఎషి చేస్తూ 'అరసం' వికాసానికి పని చేస్తామన్నారు. తమ ప్రతిభను గుర్తించి ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన తెలంగాణ 'అరసం' రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలువుతూ, హైదరాబాద్ జిల్లాలో 'అరసం' బలోపేతానికి కృాఎషి చేస్తామన్నారు

# హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో అంబరాన్ని తాకిన గణతంత్ర దినోత్సవ సంబరాలు

## కలెక్టరేట్‌లో త్రివర్ణ పతకాన్ని ఎగురవేసిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం లక్డీకాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని తాకాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఈ వేడుకల్లో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఏగురవేశారు. అంతకుముందు పోలీసులనుంచి జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టరు జిల్లాలో అమలు అవుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు,సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధురనగర్‌లోని శిశు విహార్ చిన్నారులు, చిల్డ్రన్ హోమ్ చిన్నారులు,జామై ఉస్మానియా హైస్కూల్,విశాల బాజర్ హైస్కూల్,మలక్‌పేట్ హైస్కూల్,మహబూబియా హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతో మంత్రముగ్ధుల్ని చేసింది. ఛాతినిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంతో వన్నె తెచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ స్వతంత్ర్య దేశంగా ఆవిర్భవించిన మన భారతావని స్వేచ్ఛసమానత్వం,సౌభ్రాతృత్వం,అభివృద్ధి ఫలాలను అన్ని వర్గాలకు అందించడానికి భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్‌లాంటి మహనీయులు రూపొందించిన రాజ్యాంగంద్వారా 1950,జనవరి26వ తేదిన మన దేశాన్ని గణతంత్ర దేశంగా ప్రకటించుకున్నామని ఆయన గుర్తు చేశారు. ఆనాడు దేశ స్వాతంత్ర్యంకోసం ఏందరెందరో దేశ భక్తులు తమ ప్రాణాలను ఫణంగాపెట్టినందుకే స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని, ఏందరో త్యాగధనులకు యావత్తూ భారత జాతి ప్రతి ఏటా త్యాగధనులకు జోహార్లు అర్పిస్తూ,వారి త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా ప్రగతిపథంలో ముందుకు సాగుతుంందని ఆయన అశాభావాన్ని వ్యక్తం చేశారు. కొత్త రాష్ట్రం కొలువు తీరిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటల పథకాన్ని అమలుకు శ్రీకారంచుట్టిందని, అందులో మహాలక్ష్మి పథకం కింద బాలికలు,మహిళలు,ట్రాన్స్‌జెండర్లకు, రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా బస్సు ప్రయాణం సౌకర్యంను కల్పించిందన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవల సదుపాయాలు అందించేందుకుగాను ఏ వ్యక్తి ప్రాణాలు ఆర్థిక పరిస్థితుల సరిగ్గా లేని కారణంగా,ప్రజలకు ఆరోగ్య భద్రతను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే గొప్ప పథకాన్ని ప్రస్తుత అవసరాలకు తగ్గట్లుగా సేవలను మరింత విస్తృత పరిచే ఉద్దేశ్యంతో రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం పొందేలా కొత్త పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. హైదరాబాద్ జిల్లాలో మొత్తం 2,73,800 ఆసరా పెన్షన్లను లబ్దిదారులకు అందజేస్తున్నట్లు,గత సంవత్సరం కాలంలో 12,755 కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గత సంవత్సరంలో ఏస్సీ,ఏస్టీల్లో అన్యాయానికి గురిఅయిన,అత్యాచార బాధితులకు మొత్తం 164 కేసులనుగాను కోటి,71లక్షల నష్ట పరిహారం



అందించడం జరిగింద న్నారు. జిల్లాలోని 15అసెంబ్లీ నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు 38,110 మందికి ప్రత్యేకంగా రాండమైజేషన్ ప్రక్రియద్వారా ఎన్.ఐ.సి.సహకారంతో అర్హులైన లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జి.ఓ. 58,59 కింద మొత్తం జిల్లాలో 2023లో 213 పట్టాలను అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలోని దివ్యాంగులైన పిల్లలకోసం రాష్ట్ర ప్రభుత్వం,అలిమ్కో వారి సహకారంతో 2023-24సంవత్సరంలో 445 మంది విద్యార్థులకు, ట్రైసైకిళ్లు ,చెవిటి విద్యార్థులకు వినికిడి పరికరాలు,ఇతర అవసరమైన పరికరాలను అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు మధుసూదన్,జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి,ఏ.ఓ. సునీల్ నటానీ, సి.సెక్షన్ సూపరింటెండెంట్ రాములు,ఆర్డీవోలు సూర్య ప్రకాష్, టి. రవికుమార్,టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్‌తోపాటు కలెక్టరేట్ కార్యాలయ అధికార,సిబ్బంది,మండలాల అధికార సిబ్బందితోపాటు వివిధ శాఖల అధికార,సిబ్బంది పాల్గొన్నారు.

# దివంగత సురేంద్రలూనీయా చిత్రపటానికి నివాళులు అర్పించిన రిధేష్ జాగిర్దార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ప్రముఖ సంఘ సేవకుడు,జైన్ రత్నా అవార్డు గ్రహీత దివంగత నేత సురేంద్ర లూనీయా బాబూ సాహెబ్ మృతిపట్ల పలు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం తాళ్ళగడ్డలో ఏర్పాటు చేసిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,నిర్మల్ సింఘ్వీ,సతీష్ అగర్వాల్, సురేంద్ర భండారి, శ్రీపాల్ దేశ్‌లహరా,నరేష్ పరేఖ్,యోగేష్ ఝుబక్,నవీన్ కవాడియా, ఆశోక్ నబ్‌రియాలు పాల్గొని సురేంద్ర లూనియా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత సురేంద్ర లూనీయా సంఘ సేవకుడిగా,ధార్మిక సేవల్లో ఎంతో ముందుండి ఎంతో మంది నిరుపేదలకు అండగా నిలిచి,వారికి తనవంతు ఆర్థిక సహాకారం అందించిన ఆపద్భంధవుడు అని వారు శ్లాఘించారు. కష్టాల్లోనున్న ఎంతో మంది నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించడం,విద్యా సంస్థల్లో,మహావీర్ ఆసుపత్రిలో ఫీజులు కట్టలేని నిరుపేద కుటుంబాలకు ఫీజుల్లో తగిన రాయితీలు అందించి,వారికి ఎంతో అండగా నిలిచారని వారు గుర్తు చేశారు. ఆయన మరణంవల్ల నగరం ఓ గొప్ప సంఘ సేవకుడిని కోల్పోయిందని,ఆయన మరణంవల్ల పేద,మధ్యతరగతి వర్గాలకు తీరని నష్టానికి గురిచేసిందన్నారు.




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాంపల్లి గృహకల్పలోని రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ కార్యాలయం ప్రాంగణంలో హెచ్.ఆర్.సి. సెక్రెటరి డి.ఆర్. గార్గ్ పాల్గొని జాతీయ జెండాను ఏగురవేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల పరిశుభ్రతే లక్ష్యంగా పని చేయాలి

## పారిశుధ్య కార్మికుల పనుల పర్యవేక్షణలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:కాలనీల పరిశుభ్రతే లక్ష్యంగా కార్మికులు పని చేయాలని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కార్మికుల పని తీరును కార్పోరేటర్ లచ్చిరెడ్డి పర్యవేక్షించారు. కాలనీల పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికులది కీలక పాత్ర అని, కాలనీల వాసుల ఆరోగ్య పరిరక్షణ కోసం కాలనీలను శుభ్రంగా ఉంచండంలో కీలక భూమిక పోషిస్తున్న కార్మికులకు కాలనీ వాసులు కూడా సహకరించాలని, చెత్తను ఖాళీ స్థలాల్లో వేయకుండా చెత్త రిక్షాకే వేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏవైనా సమస్యలు ఉంటే తనకు చెప్పాలని సాధ్యమైనంత వరకు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పోరేటర్ జిహెచ్‌ఎమ్‌సి పారిశుధ్య కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఎఫ్ఎ బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వెంకయ్యనాయుడును సత్కరించిన ఆకృతి సుధాకర్

## -సాంస్కృతిక సంస్థలకు అత్యంత ఆత్మీయులు వెంకయ్యనాయుడు - ఆకృతి సుధాకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃభారత ప్రభుత్వ అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషన్ ప్రకటించిన సందర్భంగా పూర్వ ఉప రాష్ట్రపతి వెంక య్య నాయుడు ను ప్రముఖ సంస్థ ఆకృతి ఆత్మీయంగా సత్కరించింది. ఈ సందర్భంగా ఆకృతి అధ్యక్షుడు సుధాకర్ వెంకయ్యనాయుడును సత్కరించడంతో పాటు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆకృతి సుధాకర్ మాట్లాడుతూ ఇది తెలుగు ప్రజలందరికి లభించిన గొప్ప గౌరవం అన్నారు. వెంకయ్యనాయుడు సాహిత్యం, కళలు, కళాకారుల పట్ల ఉన్న గౌరవాన్ని గుర్తు చేశారు. వాసవి క్లబ్ స్థాపక అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ వెంకయ్యనాయుడును పద్మ విభూషణ్ ప్రకటించిన సందర్భంగా యావత్ తెలుగు ప్రజలందరు పులకించి పోయారన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లిహిల్స్ వాసవి క్లబ్ స్థాపక అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్‌రావు, ఆకృతి సహ కార్యదర్శి దర్శి మహేందర్ పాల్గొన్నారు.

# ఎన్జీఓస్ కాలనీలో ఘనంగా గణతంత్ర వేడుకలు

### సంబురాలు నిర్వహించిన రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్ర రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య వారి ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని చంద్ర కళా వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్‌రావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంతో పాటు దేశ అభ్యున్నతి కోసం ప్రాణ త్యాగాలను చేసిన అమరుల స్ఫూర్తితో దేశ అభివృద్ధి కోసం యువత ముందుకు సాగాలని కోరారు. దేశంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆనాడు భారత రాజ్యాంగాన్ని రాసిన జాతి నేతల ఆశయాల సాధనలో భాగంగా రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ యంపిఎన్. వర్ధని, పి.వి.వి సత్యనారాయణ, పి. దేవేంద్ర, జైపాల్‌రెడ్డి, బి.టి.ప్రసాద్, నమశ్శివాయ, బుగ్గయ్య, కాలనీ పెద్దలు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. జెండావిష్కరణ కార్యక్రమం అనంతరం కాలనీ వాసులకు మిఠాయిల పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికి ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి ధన్యవాదాలు తెలిపారు. సెక్రటరీ వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించారు.

## బండారుపల్లి రామచంద్రరావుకు ఘనసత్కారం..

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ప్రముఖ కవి బండారుపల్లి రామచంద్రరావుకు ఉమ్మడిసింగ్ చినహనుమంతరావు జయంతి సందర్భంగా హనుమంతరావు స్మారక పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో జరిగింది. లక్ష్మణరేఖ గోపాలకృష్ణ రచించిన భారత కీర్తిమూర్తులు పుస్తకావిష్కరణ ఈ సందర్భంగా నిర్వహించారు. పద్మశ్రీ ఆచార్యకొలకూరి ఇనాక్, ఆచార్య శరత్‌జ్యోత్స్నారాణి,జీఎల్‌నరసింహారావు, డా.సీహెచ్ వెంకటాచారి అతిథులుగా హాజరయ్యారు. సీఎల్‌వీఆర్‌మూర్తి,పులివర్తికృష్ణమూర్తి,జే.రాధాకృష్ణ,సంపత్‌రావు లను ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని రఘుశ్రీ, కోకాభవాని, డా.లలితవాణిలు నిర్వహించారు.

## రాష్ట్ర హైకోర్టులో జాతీయ జెండాను ఎగురవేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాధే



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః రాష్ట్ర హైకోర్టులో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ఆలోక్ అరాథే పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఏగువేశారు. ఈ సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పోలీసులనుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో హైకోర్టు లర్న్‌డ్ అడ్వకేట్ జనరల్ ఏ. సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ. నర్సింహారెడ్డి, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వర్‌రావుతోపాటు లర్న్‌డ్ సీనియర్ అడ్వకేట్స్,లర్న్‌డ్ మెంబర్స్ బార్,రిజిస్ట్రీ ఆఫీషియల్స్,జ్యూడిషియల్ అకాడమీ డైరెక్టర్,తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రెటరి,హైకోర్టు లీగల్ ఏయిడ్ కమిటీ కార్యదర్శి జ్యూడిషీయల్ ఆఫీసర్స్,హైకోర్టు అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్‌ను అన్ని పార్టీకి ఆదివాసీల కే కేటాయించాలి



సోమాజిగూడ/మేజర్మ న్యూస్ : మహబూబాద్ పార్లమెంట్ టికెట్ను ఆదివాసీలకే కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే, ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం జాతీయ అధ్యక్షులు, అఖిల భారతీయ ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ ఆదివాసీ అఖిల పంక్ష సంఘాల జేఏసీ చైర్మన్ చందా లింగయ్య లింగయ్య దొర డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2009లో భద్రాచలం నుంచి మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గంగా ఏర్పడిన తర్వాత తమకంటే తక్కువ జనాభా ఉన్న లంబాడీలకే టికెట్లు ఇస్తూ వస్తున్నారన్నారు. ఈ నియోజకవర్గంలో ఆదివాసీలు 3,22,942 ఉంటే లంబాడీలు 2,59,579 ఉన్నారని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్తో సహా అన్ని పార్టీలు ఆదివాసీలకే అవకాశం కల్పించాలని, లేని పక్షంలో మరో ప్రత్యేక మన్యం సీమ ఉద్యమాన్ని చేపడుతామన్నారు. ఈ సమావేశంలో జాతీయ ఆదివాసీ అఖిల పక్ష సంఘాల జేఏసీ కోఆర్డినేటర్ పొడుగు శ్రీనాథ్, చిమల వెంకటేశ్వర్లు, కన్వీనర్ వట్టం ఉపేందర్, సభ్యులు రమణాల లక్ష్మయ్య, వట్టం నారాయణ దొర, పాయం సత్యనారాయణ, డాక్టర్ చందా సంతోష్ కుమార్, వాసం రామకృష్ణ, పొదెం కృష్ణ ప్రసాద్, పొదెం రత్నం, కుంజ శ్రీను, ముక్తి రాజు, కొమురం బుచ్చయ్య, కొడెం వెంకటేశ్వర్లు, పట్టం కన్నయ్య, వజ్జ శ్రీ నరసింహా రావు, గొగ్గల ఆర్కే దొర, పులి శ్రీను, దబ్బ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన పాల్వాయి శ్రీనివాస్ నాయి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గుడిమల్కాపూర్ మార్కెట్ బాలాజీనగర్‌లోని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ జాతీయ జెండాను ఏగురవేసి,అనంతరం అందరికి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మోహన్ నాయీ,ఉపాధ్యక్షులు యు. రాములు,గుర్రప్ప నాయీ,రమేష్ నాయీ,మురళీధర్ నాయీ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన కార్వాన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ ఉస్మాన్ అలీ మహ్మద్ ఆల్ హాజ్రీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃకార్వాన్ నియోజకవర్గంకు చెందిన పలువురు యువకులు శుక్రవారం కార్వాన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ ఉస్మాన్ అలీ మహ్మద్ ఆల్ హాజ్రీ సమక్షంలో పలువురు యువకుల మెడలో ఆయన పార్టీ కండువావేసి,కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు శోభ పాండే,కావూరి వెంకటేష్, నర్మద పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు సత్కారం..

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః కళానిలయం ఆధ్వర్యంలో జర్నలస్టు రమణ తనయుడు ఫణిభార్గవ్ సంస్మరణ సభ జరిగింది. పగిడిపాల ఆంజనేయులు జర్నలిస్టు,యం.రాఘవరెడ్డి జర్నలిస్టు, ఎస్.హేమలత లకు నగదు పురస్కారాలను ప్రదానం చేసారు. ఇంటర్ విద్యార్థి సడియాబేగం కు ఆర్థిర సహకారం అందించారు. నేత్రవైద్యురాలు డా.వీ.లతను ఆత్మీయసత్కారం చేసారు. కే.రామచంద్రమూర్తి,డా.ఏనుగు నరసింహారెడ్డి, డా.యంకేరాము, బైసదేవదాసు, డా.రెంటాలజయదేవ్‌లు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో జరిగింది.

# అంబదాసు దంపతులకు సత్కారం..

ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్ మహేశ్వరం అంబాదాసు దంపతులకు తెలుగు విశ్వ విద్యాలయం లో ఘన సత్కారం జరిగింది. శివాని ఆర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం జరిగింది. దొంతి శి ల్పా రెడ్డి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం జరిగింది. రవళి రమేష్ శిష్యులు సీతా రామ కళ్యాణం నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. శ్రీ కృష్ణ రాయబారం నాటకాన్ని ప్రదర్శించారు. మహేశ్వర్ రమేష్‌దొంతి జంగయ్య గౌడ్ సాం శివ రెడ్డి అంబ దాసు సూర్య ప్రకాష్ రమా చంద్ర రావు రాజేంద్ర ప్రసాద్ ఈ నాటకం లో పాల్గొన్నారు. దేవ నాథ సూరి గుంటి పిచ్చయ్య ఈ వేడుకలను సమన్వయం చేసారు.

# 2 పుస్తకాల ఆవిష్కరణ...

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃఅఖిలభారతీయ భాషా సాహిత్య సమ్మేళన్, అశోక్‌నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేసన్ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానం,పుస్తకావిష్కరణ,కవిగాయక సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమం అశోక్‌నగర్ కల్చరల్,వెల్ఫేర్ అసోసియేషన్ లో జరిగింది. గోళ్ళమూడి పద్మావతి రచించిన జీవనరాగాలు -కథలు, టీవీ సుందరవల్లి శ్రీదేవి రచించిన శ్రీచరణసేవ -పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. సాహితీవేత్తలు-కూరచిదంబరంకు తెలుగు భాషా రత్న, వేణుశ్రీకి తెలుగు భాషా విభూషణ్,రవీంద్రచౌదరికి తెలుగు భాషా భూషణ్,గురజాడ జయశ్రీకి తెలుగు భాషా శ్రీ అవార్డులపు ప్రదానం చేసారు. ఈ సందర్భంగా కవి తంగిరాల చక్రవర్తి ఆధ్వర్యంలో కవిసమ్మేళనం జరిగింది. సూర్యప్రకాశ్,తంగిరాల కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## పుల్కల్ మండలంలో బిజెపి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం స్థాయి సమావేశం

**బిజెపి మండల అధ్యక్షుడు కుమ్మరి పండరి.**

పుల్కల్ మేజర్ న్యూస్; నేడు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎలక్షన్ లో బాగంగా అందోల్ శాసన సభ నియోజకవర్గం లోని పుల్కల్ మండలంలో గార్డెన్ బస్వాపూర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సమావేశాలకు ఎలక్షన్ ఇంఛార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి మరియు ప్రభారీ బద్దం మహిపాల్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి ఓ బి సి రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్ రాజ్, జైపాల్ రెడ్డి జయరాబాద్ పార్లమెంట్, అందోల్ అసెంబ్లీ కన్వీనర్ మటమ్ చంద్రశేఖర్ గార్లు పాల్గొంటారు. కావున అంధోల్ నియోజకవర్గం లోని ఇట్టి కార్యక్రమంలో అందరూ బిజెపి కార్యకర్తలు మరియు మండలంలోని అన్ని మోర్చ అధ్యక్షులు శక్తి కేంద్రం ప్రముఖులు బూత్ అధ్యక్షులు జిల్లా రాష్ట్ర భాద్యతలు ఉన్న అందరూ తప్పకుండా హాజరు కావాలని పుల్కల్ మండల అధ్యక్షుడు పిలువునిచ్చారు.

## పట్టణంలోని సిద్దాపూర్ కాలనీలో జిఆర్‌కే క్రికెట్ టోర్నమెంట్

**–పాల్గొన్న జిల్లా డి సి సి అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారు**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవంలో భాగంగా గుండు శ్రీనివాస్ గారి జ్ఞాపకార్థం వారి అన్న గుండు రవికుమార్ ఆరో వార్డు కౌన్సిలర్ సదాశివపేట సిద్దాపూర్ కాలనీలో జి ఆర్ కే టోర్నమెంట్ థర్డ్ సెషన్ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరు అయ్యి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ మహిళా అధ్యక్షురాలు ఆకుల శోభ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కంది కృష్ణ గారు కాంగ్రెస్ నాయకులు రాములు గౌడ్ గురువుల నాగరాజు కళ్యాణ్ రాజ్ తుకారాం వివిధ క్రికెట్ టీమ్ లు కాలనీ ప్రజలు పాల్గొన్నారు విజేతగా ఫైనల్లో సూర్య టీం కోమా టీం తలపడగా సూర్య టీం విజేతగా నిలిచింది.

## గద్దర్ కోసం తెల్లాపూర్‌లో ఆమరణ నిరాహార దీక్ష



రామచంద్రపురం: మేజర్ న్యూస్ : తెల్లాపూర్ మున్సిపాలిటీలో ప్రజా యుద్ధనౌక, దివంగత గద్దర్ విగ్రహ ప్రతిష్టకు పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా, ఏకగ్రీవంగా ప్రజలందరూ కలిసి మద్దతు తెలపడం జరిగిందని తెల్లాపూర్ కౌన్సిలర్ కొల్లూరి భరత్ అన్నారు. విగ్రహ ఏర్పాటును అడ్డుకుంటున్న హెచ్ఎండిఏ అధికారులను హెచ్చరిస్తూ తెల్లాపూర్ కౌన్సిలర్ కొల్లూరి భరత్ శనివారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మద్దతుగా వివిధ సంఘాలు, నాయకులు, తెల్లాపూర్ మున్సిపాలిటీ వాసులు, వివిధ కుల సంఘాలు, వివిధ విశ్వవిద్యాలయాల విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిగిరాకపోతే ఆమరణ నిరాహార దీక్షను మరింత ఉధృతం చేస్తామంటూ, ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ మద్దతు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గద్దర్ అభిమానులు ఈ దీక్షకు మద్దతుగా తరలి రావలసిందిగా వారు కోరారు.



# ప్రజాపాలనే కాంగ్రెస్ లక్ష్యం

**రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,**



మార్కుక్, మేజర్ న్యూస్: ప్రజా పాలన గ్రామ పంచాయతీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో 30 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గ్రామ సర్పంచ్ తిరుమలరెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ ని ఆయన సాంబార్ లోని చేరులో కూర్చోబెట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం తో పాటు దేశం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముక గ్రామ పంచాయతీలేని ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ఈనెల రెండు తో ముగియనుందని పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పంచులను పొడిగించే అవకాశం లేనందున ప్రత్యేక అధికారుల పాలన తీసుకొస్తామన్నారు ఇన్ని రోజులు గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచులకు అభినందనలు తెలువుతూ పెండింగ్ లో బిల్లుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మన దగ్గరనే కొండపోచమ్మ ప్రాజెక్టు ఉండడంతో తాగునీటి కష్టాలు ఉండవని అన్నారు గ్రామపంచాయతీలలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసి ప్లాస్టిక్ ను నిషేధించడం అభినందియమన్నారు. పాములపర్తి గ్రామ అభివృద్ధికి 20 లక్షలు, గౌడ సంఘం భవన నిర్మాణానికి 10 లక్షలు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుండి తెలిపారు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎంపీపీ పాండు గౌడ్, ఆర్డీవో బన్సీ లాల్, మాజీ ఎంపీ సురేష్ శెట్కార్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకాంక్ష రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్, అధికారులు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలం కేంద్రంలోనీ తాసిల్దార్ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డా.పట్లోళ్ళ సంజీవ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో పార్టీలకు అతీతంగా ప్రజలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేయడం జరిగింది గత ప్రభుత్వం లీడర్ లు ప్రజలకు నిర్లక్ష్యం ధోరణి తో అపిన చెక్కులు ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల అనుసరం కాంగ్రెస్ పాలనలో అందరికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే తమ లక్ష్యం అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ ఎంపీపీ తనయుడు రమేష్ చౌహన్ సర్పంచ్ జగదీశ్వర్ చారి ఎంపిటిసి లింగారెడ్డి మాజీ సర్పంచ్ రఘుత్తం రెడ్డి రాధా కిషన్ జలశంకర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ రాజు సెట్ కిష్టన్న చరణ్ జింకల వెంకటేశం ప్రవీణ్ గౌడ్ సుదర్శన్ శివకుమార్ సాయిలు తోఫీక్ తాసిల్దార్ అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డా.పట్లోళ్ళ సంజీవ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో పార్టీలకు అతీతంగా ప్రజలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేయడం జరిగింది గత ప్రభుత్వం లీడర్ లు ప్రజలకు నిర్లక్ష్యం ధోరణి తో అపిన చెక్కులు ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల అనుసరం కాంగ్రెస్ పాలనలో అందరికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే తమ లక్ష్యం అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుశీల అంజయ్య మల్ ద్దోడి తుకారం పిఎసిఎస్ మాజీ చైర్మన్ విర్ శెట్టి సి డి సి మాజీ చైర్మన్ నరసింహారెడ్డి మాజీ ఎంపీపీ మల్లేశం మండల పార్టీ అధ్యక్షులు పోచయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు ఎర్ర రవి మహిపాల్ రెడ్డి నాగార్జున రెడ్డి సంతోష్ రెడ్డి ఎంపీటీసీ లు తాసిల్దార్ అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

